www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 12 జనవరి 2023

5

తూర్పుగోదావరి



పారదర్శకంగా సరుకుల పంపిణీ

ప్రజాశక్తి - దేవరపల్లి

మొబైల్ డెలివరీ వాహనంతో జరిగే నిత్యావసర సరుకుల పంపిణీలో పారదర్శకత ఉండాలని జెసి తేజ్ భరత్ ఆదేశించారు. బుధవారం దేవరపల్లి, బందపురం గ్రామాల్లో అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎమ్‌డియు యూనిట్‌ను తనిఖీ చేశారు. అలాగే బయో డీజిల్ బంక్ స్థల పరిశీలన చేసి, అనంతరం జిబిహెచ్, జెబిఆర్ నమోదు, రీ సర్వే పనులు, హక్కు పత్రాల పంపిణీపై విఆర్‌వి, సెక్రెటరీలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రజా పంపిణీ ద్వారా అందచేసే సరుకుల విషయంలో, తూకం విషయంలో కచ్చితత్వం పాటించాలన్నారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రీ సర్వే పనులు, వైఎస్ఆర్ జగనన్న భూ రక్ష, భూ హక్కు పత్రాలు పంపిణీపై గ్రామాల వారీగా సమీక్ష చేశారు.

గజ..గజ..

జిల్లాలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

చలికి వణుకుతున్న పల్లెలు

పొంచి ఉన్న సీజనల్ వ్యాధుల ప్రభావం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి



చలి తీవ్రతతో జిల్లా గజ గజ వణుకుతోంది. చలి గాలుల ఉధృతి పెరగడంతో అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతున్నాయి. చలి తీవ్రతకు తెల్లవారు జామున ఇంటి నుంచి బయటకు రావాలంటే ప్రజలు భయపడుతున్నారు. పొగమంచు వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గ్రామాల్లో మంటలు వేసుకుంటూ చలి నుంచి ఉపశమనం పొందుతున్నారు. పట్టణాల్లో చలికి సాయంత్రం ఏడుగంటల నుంచే రహదారులపై రద్దీ తగ్గిపోతోంది. పల్లెలలో ఉదయం పొగమంచు కమ్మేస్తుంది. దీంతో వ్యవసాయదారులు ఉదయాన్నే పొలానికి వెళ్లాలంటే జంకుతున్నారు. ఎండ వచ్చి చలి తీవ్రత తగ్గాకే పనులకు వెళ్తున్నారు. చలి తీవ్రత ఫలితంగా సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశాలున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లల్లో శ్వాసకోశ వ్యాధులతో పాటు కంటి వ్యాధులు సోకే ప్రమాదముందంటున్నారు. వృద్ధుల్లో ఆస్తమా, జ్వరం, రక్తపోటు లాంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. చలి తీవ్రత పెరుగుతుండటంతో ప్రధాన కూడళ్లలో స్వెట్టర్ దుకాణాలు వెలుస్తున్నాయి. జిల్లాలో బుధవారం రాత్రి కనిష్ట ఉష్ణోగ్రత 18 డిగ్రీలుగా నమోదైంది. వారం క్రితం వరకూ 20 డిగ్రీలకు పైగా రాత్రి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ వారంలో మాత్రం ఇవి క్రమంగా తగ్గుతూ వచ్చాయి. ఈ నెల 6న రాత్రి ఉష్ణోగ్రత 21 డిగ్రీలు ఉండగా 6న 20 డిగ్రీలకు, 7, 19 డిగ్రీలకు, 8న 20 డిగ్రీలకు, 9న 16 డిగ్రీలకు, 10న 18 డిగ్రీలకు, 11న 18 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు తగ్గిపోయాయి. అర్ధరాత్రి సమయాల్లో ఈ ఉష్ణోగ్రతలు 13 డిగ్రీల నుంచి 16 డిగ్రీల మధ్యన నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో చలి నుంచి రక్షణ పొందేందుకు జనం ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. సాయంత్రం ఆరు గంటల నుంచి ఉదయం ఎనిమిది గంటల వరకు బయట తిరగలేని పరిస్థితి నెలకొంది. శ్వాస కోస సంబంధిత వ్యాధి గ్రస్తులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయం వేళల్లో రహదారులన్నీ పొగమంచు కప్పుకోవడంతో.. ప్రయాణికులు తమ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి రోజూ ఉదయం నుంచే శీతల గాలులు మొదలవుతున్నాయి. సాయంత్రం 6 గంటల తర్వాత చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. దీంతో త్వరగానే పనులు ముగించుకుని ఇంటికే పరిమితమవుతున్నారు. ఉదయం 9 గంటల వరకు జనం బయటకు వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, పాల వ్యాపారులు, మార్నింగ్ వాక్ చేస్తున్న వారంతా చలి తీవ్రతతో ఇబ్బందులకు గురవుతున్నారు.



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న 108 సిబ్బంది

108 సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులోవ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

108 సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ డిమాండ్ చేశారు. బుధవారం రాజమహేంద్రవరం రూరల్‌లోని కలెక్టరేట్ వద్ద 108 ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేశారు. ధర్నాను ఉద్దేశించి రాజులోవ మాట్లాడారు. ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీ మేరకు 108 ఉద్యోగులను ఏపి అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్ చేర్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రభుత్వ నియామకాల్లో సంబంధిత విద్యా అర్హత కలిగిన 108 ఉద్యోగులకు వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని కోరారు. తొలగించిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, ఇపిఎఫ్, ఇఎస్ఐ నిమిత్తం ప్రతినెలా చెల్లించే యాజమాన్య వాటాను సక్రమంగా చెల్లించాలన్నారు. రోజుకు 8 గంటలు పని విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో 108 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్.మూర్తి, కర్రి రామకృష్ణ, రాజమహేంద్రవరం, రంపచోడవరం రెవెన్యూ డివిజన్లలో పనిచేస్తున్న 108 సిబ్బంది పాల్గొన్నారు.

హాస్టల్ కోసం ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో బాలురకు హాస్టల్ సదుపాయం కల్పించాలని నన్నయ యూనివర్సిటీకి విచ్చేసిన హయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డికి ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దగ్గు అశోక్‌కుమార్ మాట్లాడారు. యూనివర్సిటీలో పూర్తి స్థాయిలో హాస్టల్ సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులందరికీ ఉన్నత విద్యా అవకాశాలు కల్పిస్తున్నామని ప్రకటన చేయడం తప్ప ఆచరణలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు ఉంటున్నాయన్నారు. హాస్టల్ సదుపాయం లేకపోవడంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. ఇప్పటికైనా యూనివర్సిటీ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణం హాస్టల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు .

ఉద్యమాల అణచివేతకే చీకటి జిఓ

రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున ముప్పాళ్ల సుబ్బారావు

ముఖ్యమంత్రి చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ప్రజలు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని దీనికి భయపడే జిఒ 1ను తీసుకొచ్చారని అఖిలపక్షాల నాయకులు విమర్శించారు బుధవారం ఉదయం స్థానిక ఆనం రోటరీ హాల్లో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పాళ్ల సుబ్బారావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారన్నారు. నాడు బ్రిటిష్ ప్రభుత్వం 1861 చట్టం తీసుకొచ్చిందన్నారు. నేడు ముఖ్యమంత్రి అదే తరహాలో చీకటి జిఒను తీసుకొచ్చారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను వైసిపి ప్రభుత్వం నీరుగార్చిందన్నారు. బహిరంగ సభలోనే కాకుండా హాలులో జరుగుతున్న మీటింగులకు కూడా పర్మిషన్ తీసుకోవాలనడం అన్యాయమన్నారు పేపర్‌మిల్లు కార్మికులకు అఖిలపక్షం సంఘీభావం ప్రకటించాలని అరుణ్ కోరారు. మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతగా జగన్ పాదయాత్ర నిర్వహించారన్నారు. నాటి ముఖ్యమంత్రి ఇలాంటి చీకటి జిఒ తీసుకొస్తే యాత్ర జరిగేదా అని ప్రశ్నించారు జనసేన నాయకులు కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వ్యవహార శైలి నియంతత్వంలా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ బస్సు యాత్ర, లోకేష్ పాదయాత్ర వంటివాటికి భయపడే ఈ జిఒను తీసుకొచ్చారన్నారు. ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ జిఒ1తో ప్రజలను, ప్రజాస్వామికవాదులను ప్రభుత్వం భయపెట్టాలని చూస్తుందన్నారు. దీనిపై అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్తామన్నారు. 2న జిఒ ఇచ్చి 3న రోడ్‌షో నిర్వహించి జగనే ఈ జిఒను దిక్కరించారన్నారు. ఈ విధానాలపై బిజెపి నోరు విప్పాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నికష్ణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలేపల్లి మురళి, ఆప్ అధ్యక్షులు అత్తిలి రాజు, బిఆర్ఎస్ నాయకులు జెపి రామారావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కె.జోజి, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కిరణ్, సిపిఎం నగర కార్యదర్శి పవన్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



గోపాలపురంలో నిర్వహించిన ముగింపు సభలో మాట్లాడుతున్న ప్రత్తిపాటి పుల్లారావు

వైసిపి హయాంలో హత్యలు, దోపిడీలు

ప్రజాశక్తి- గోపాలపురం, పెరవలి

వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో హత్యలు, అప్పులు, అత్యాచారాలు, దోపిడీలు, కక్ష సాధింపులు పెరగాయని టిడిపి ఉభయ గోదావరి జిల్లాల ఇన్‌ఛార్జి ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాల విజయ్ అన్నారు. బుధవారం గోపాలపురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' ముగింపు సభను ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి చింతకాయల విజయ్, మాజీ మంత్రి జవహర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వైసిపి హయాంలో రాష్ట్రాని అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చేశారన్నారు. మూడున్నరేళ్లలో 21,725 మంది ఆత్మహత్య చేసుకున్నారని,1,725 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. 11 వేల మంది ఆడపడుచులు అత్యాచారాలకు గురయ్యారన్నారు. జగన్‌కు ప్రజలు గుణపాఠం చెప్పేందుకు ఎదురుచూస్తున్నారన్నారు. గోపాలపురం టిడిపి అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రొంగల సత్యనారాయణ, నాయకులు వై.మంగారావు, కె.రాము, పి.నాగేంద్ర, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కాకర్ల రామతులసి పాల్గొన్నారు. పెరవలి మండలం తీపర్రులో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు పాల్గొని మాట్లాడారు. గ్రామంలో మూడేళ్లుగా ఎలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. ఎక్కడ చూసినా సమస్యలు తాండవిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.సూర్యనారాయణ, ఎం.సీతారాం, కె.సత్యనారాయణ డిసిఎంఎస్ మాజీ చైర్మన బి.రవివర్మ, మూడు మండలాల టిడిపి అధ్యక్షులు ఎ.శ్రీను, ఎస్.రామకృష్ణ, కె.వెంకటేశ్వరరావు, టిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు అబ్బిశెట్టి సత్తిరాజు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - యంత్రాంగం



మాంటిస్సోరి పాఠశాలలో రంగవల్లులను తిలకిస్తున్న ఎస్ఐ రమణ, అనిష్

జిల్లాలో పలు విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబరాలను బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు. **తాళ్లపూడి** మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వ్యవస్థాపక కరస్పాండెంట్ వివి.అనిష్ ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు, ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణను రంగవల్లులతో నింపేశారు. ఈ ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా ఎస్ఐ కెవి.రమణ హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందించారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. **గోపాలపురం** బాపూజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించామని కరస్పాండెంట్ గూడూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, రంగవల్లుల పోటీలు నిర్వహించారు. **కడియం** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం టి.సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంఇఒ లజపతిరాయ్ మాట్లాడారు. స్టాఫ్ కార్యదర్శి గొల్లపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఫీ, ప్రసాద్, డేవిడ్, పుష్ప కుమారి, నాగమణి పాల్గొన్నారు. **సీతానగరం** సూర్యచంద్ర హై స్కూల్ ఆవరణలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఆవరణను పువ్వులు, మామిడి తోరణాలతో అలంకరించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. బొమ్మల కొలువు ఏర్పాటు చేసి భోగిమంటలు వేశారు. ఈ సంబరాల్లో స్కూల్ చైర్మన్ జి.కనికిరెడ్డి, సెక్రెటరీ, కరస్పాండెంట్ కె.ప్రసన్నరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హెచ్ఎం ఫణీంద్రరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. **ఉండ్రాజవరం** మండలం వెలగదుర్రు సర్పంచ్ సాగి పద్మావతి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎంపిటిసి సభ్యులు ధనిశెట్టి మల్లికార్జున భ్రమరాంబ, హెచ్ఎం అహల్య, ఆనంతలక్ష్మి పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి - యంత్రాంగం

సంక్రాంతి పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం పలుగ్రామాల్లో అవగాహనా సదస్సులు, సమావేశాలు నిర్వహించారు. **సీతానగరం** ఎస్ఐ శుభ శేఖర్ ఆధ్వర్యంలో చినకొండేపూడి సచివాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా కోడిపందాలు, జూదాలు, అశ్లీల నత్యాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా ఇలాంటివి నిర్వహిస్తే 9440904832 నెంబర్‌కు సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. **పెరవలి** మండలం కాకరపర్రు, కానూరు అగ్రహారం గ్రామాల్లో ఎస్ఐ ఎం.సూర్య భగవాన్ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. యువత జూదాలకు దూరంగా ఉండాలన్నారు. **తాళ్లపూడిలో** ఎస్ఐ కెవి.రమణ మాట్లాడారు. అసాంఘిక కార్యక్రమాలకు చోటు ఇవ్వకుండా సంప్రదాయబద్ధంగా సంక్రాంతిని జరుపుకోవాలన్నారు. **చాగల్లు** మండలంలో చంద్రవరం, మల్లవరం, గౌరీపల్లి, దారవరం, మార్కొండపాడు, బ్రాహ్మణగూడెం, ఎస్.ముప్పారం గ్రామ పంచాయతీల వద్ద గ్రామపంచాయతీ సెక్రటరీలు, విఆర్ఒలు, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసుల ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ మాట్లాడారు. యువత జూదాల జోలికి పోరాదన్నారు.



అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న హమాలీలు

3వ రోజుకు హమాలీల నిరసన

ప్రజాశక్తి - చాగల్లు

రాష్ట్ర వ్యాప్తంగా పౌరసరఫరాల శాఖలోపనిచేస్తున్న హమాలీలకు నూతన వేతన ఒప్పందం ప్రకారం కూలి చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉన్నగట్ల సివిల్ సప్లయిస్ గొడౌన్ వద్ద చేపట్టి నిరసన బుధవారం నాటికి 3వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు అర్ధ నగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్ బాబు మాట్లాడారు. నూతన వేతన ఒప్పందం జిఒను వెంటనే విడుదల చేయాలన్నారు. వేతన ఒప్పందం జరిగి ఏడాదైనా జిఒ విడుదల చేయకుండా, ఎరియర్స్ చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. కరోనా కాలంలో సైతం కార్మికులు సేవలందించారన్నారు ఒకపక్క నిత్యవసరాల ధరలు పెరుగుతున్నాయని, అయినా వేతనాలు పెంచకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు గంటి కృష్ణ, మేస్త్రీ ఏసు పండు, ఎం.నరేంద్ర, క్రాంతి, టి.వెంకటేశ్వర్లు, సత్తిపండు, సురేష్ రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

అనాథలకు 'సెయింట్ జోసెఫ్' సాయం

ప్రజాశక్తి - గోపాలపురం

అనాథలకు వేళ్లచింతలగూడెం సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ జానెట్, కరస్పాండెంట్ సిస్టర్ అన్సిలేట్ నూతన వస్త్రాలు, నిత్యావసర వస్తువులు, ఆర్థిక సాయం అందించారు. వారు మాట్లాడుతూ వేళ్లచింతలగూడెంలో ఉంటున్న వికలాంగ విద్యార్థి చెరుకుమిల్లి వినయ్ తల్లిదండ్రులు అకాల మరణం చెందారు. తన ఇద్దరి తమ్ముళ్లు గగన్, బాలుతో కలిసి అమ్మమ్మ ఇంట్లో ఉంటున్నాడు. పింఛనుతోనే అమ్మమ్మ వారిని పోషిస్తోంది. విషయం తెలుసుకున్నా తాము ఈ సాయం అందించామన్నారు. సిస్టర్ జానెట్ మాట్లాడుతూ చిన్నారులకు తమ వంతు సాయం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ స్కూల్ యాజమన్యాన్ని ఎంఇఒ జి.శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కొయ్య నాగరాజు, నాగేంద్ర పాల్గొన్నారు.

డ్రోన్ పనితీరు పరిశీలన

ప్రజాశక్తి - తాళ్లపూడి


ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంలో సర్వే చేస్తున్న డ్రోన్ పనితీరు జెసి తేజ్ భరత్ బుధవారం పరిశీలించారు. మలకపల్లి గ్రామంలోని జడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో వీటిని ప్రదర్శించి పనితీరును పరిశీలించారు. అనంరం జెసి పైలెట్‌లతో మాట్లాడారు. మార్చి నెలాఖరు నాటికి సర్వే పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా పలు సాంకేతిక పరమైన ఇబ్బందులను పైలెట్లు జెసి దృష్టికి తీసుకొచ్చారు. సర్వే ఎడి లక్ష్మణరావు మాట్లాడుతూ సర్వే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, సర్పంచ్ రాపాక రాజేశ్వరి, తహశీల్దార రాధిక, రీ సర్వే డిటి భారతి, ఆర్ఐ క్రాంతి రేఖ, కార్యదర్శి కామేశ్వరి పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ప్రజాశక్తి -దేవరపల్లి

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. బుధవారం లక్ష్మీపురం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఇంటింటా తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహారాన్ని గర్భిణులకు పంపిణీ చేశారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కెవికె.దుర్గారావు, ఎఎంసి చైర్మన్ జనార్ధనరావు, తహశీల్దార్ రామకృష్ణ, సర్పంచ్ ధనలక్ష్మి, వైస్ ఎంపిపి సుబ్బారావు, పల్లంట్ల సర్పంచ్ నూతల పాటి వెంకటరమణ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అబ్బే.. కోడి పందేల నుంచి కాదు...
పండక్కి ప్రయివేటు బస్సెక్కి వస్తున్నాలే...

నన్నయ అభివృద్ధికి కృషి చేయాలి

ఎపి ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి

ప్రజాశక్తి - రాజానగరం



సమావేశంలో మాట్లాడుతున్న హేమచంద్రారెడ్డి

భవిష్యత్ ఆలోచనలతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి అందరూ కషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.హేమచంద్రరెడ్డి అన్నారు. ఆయన బుధవారం యూనివర్శిటీని సందర్శించారు. అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన జాతీయ విద్యా విధానంలో విద్యాపరమైన పలు మార్పులు వస్తున్నాయన్నారు. స్కాలర్‌షిప్‌లు, వేతనాలు విద్యాభివద్ధికి సంబంధించి వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ఉన్నత విద్యనభ్యసించిన విద్యార్థులందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దీనిలో భాగంగా ఇంటర్న్‌షిప్‌లు, నైపుణ్యాభివద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టిందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విశ్వవిద్యాలయాలు సమాజ విలువలను పెంపొందించేందుకు కేంద్రాలుగా ఉన్నాయన్నారు. వివాదాలను పక్కన పెట్టి విశ్వవిద్యాలయ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలన్నారు. విసి జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాన్ని మరింత సాంకేతికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఆగిపోయిన భవనాలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. తాడేపల్లిగూడెం క్యాంపస్‌లో బి.ఫార్మసీ, హాస్టల్ భవనాలను త్వరలో ప్రారంభిస్తామన్నారు. అనంతరం విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది హేమచంద్రారెడ్డిని, విసి ప్రసాదరాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ టి.అశోక్, ఒఎస్‌డి ఎస్.టేకి, ప్రిన్సిపల్స్, డీన్స్, అధికారులు పాల్గొన్నారు.

వడ్డీ రాయితీని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జగనన్న తోడు రుణాలు సకాలంలో తిరిగి చెల్లించడం ద్వారా ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు అందచేసే వడ్డీ రాయితీని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కె.మాధవీలత, ఎంపీ మార్గాని భరత్‌రామ్ పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి జగనన్న తోడు 6వ విడత రుణ మంజూరు, వడ్డీ రాయతీని ముఖ్యమంత్రి జగన్ వర్చువల్ విధానం ద్వారా విడుదల చేశారు. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్, ఇతర ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2022-23లో జగనన్న తోడు ద్వారా 28,938 మందికి రూ.71.88 లక్షలు రాయితీ అందుతుందన్నారు. జగనన్న తోడు పథకం కింద వాయిదాలు సకాలంలో చెల్లించిన వారికి ఉదారంగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను కోరారు. జిల్లాలో మొత్తం 15,261 మందికి జగనన్న తోడు కింద దరఖాస్తులు చేసుకోగా 8,027 మందికి రుణాలు మంజూరయ్యాయన్నారు. 6,061 మందికి రూ.6.06 కోట్ల రుణాలు మంజూరు చేశారన్నారు. 2022-23లో 6వ విడతలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన 1,930 మందికి రూ.1.93 కోట్లు, 21,080 మందికి వడ్డీ రాయితీగా రూ.52.63 లక్షలు, పట్టణ ప్రాంతాలకు చెందిన 4,131 మందికి రూ.4.13 కోట్లు, 7,858 మందికి వడ్డీ రాయితీ రూ.19.24 లక్షలు అందించారన్నారు. ఎంపీ భరత్‌రామ్ మాట్లాడుతూ జగనన్న తోడుకింద జిల్లాలో ఆరువిడతల్లో వడ్డీరాయితీ కింద రూ.2.54 కోట్ల మేర అందించారన్నారు. జడ్‌పి చైర్మన్ వేణుగోపాలరావు మాట్లాడుతూ పేదల అభివద్ధే లక్ష్యంగా పలుపథకాలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, రుడా చైర్మన్ ఎం.షర్మిలారెడ్డి, రాష్ట్ర ఖాదీ బోర్డ్ చైర్మన్ పిల్లి నిర్మల పాల్గొన్నారు.

3వ రోజుకు ఖోఖో పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్‌టియుకె క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న సౌత్ జోన్ ఇంటర్ యూని వర్శిటీ ఖో-ఖో టోర్నమెంట్‌లో బుధవారం జరిగిన పోటీలలో గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్శిటీ, బెళగావిలోని రాణి చిణ్ణమ్మ యూనివర్శిటీ, కాకినాడలోని జెఎన్టియుకె యూనివర్శిటీ, చెన్నైలోని తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్శిటీల జట్లు గెలుపొందినట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.శ్యామ్ కుమార్ తెలిపారు.

అంగన్‌వాడీ ఇంటర్వ్యూలకు 28 మంది హాజరు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీ ఆయా పోస్టుల భర్తీకి సంబంధించి బుధవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ జె సీతారామా రావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పెద్దాపురం ప్రాజెక్టు సిడిపిఒ జి.ఉష మాట్లాడుతూ పెద్దాపురం ప్రాజెక్టు పరిధిలో 11 ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరగా రాయ భూపాల పట్నం, పులిమేరు, ఎర్రవరం గ్రామాల్లోని 3 ఖాళీ పోస్టులకు ఎవరూ దరఖాస్తు చేసుకో లేదన్నారు. మిగిలిన ఎనిమిది ఆయా పోస్టుల భర్తీకి సంబం ధించి 32 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరిలో నలుగురు మినహా మిగిలిన 28 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారన్నారు. ఈ 28 మందికి ఆర్‌డిఒ సీతారామారావు, అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సరిత, ప్రాజెక్టు డైరెక్టర్ కె.ప్రవీణ, సిడిపిఓల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించా రన్నారు. ఆయా పోస్టులకు ఎంపికైన అభ్యర్థులను తర్వాత ప్రకటిస్తారన్నారు.

త్వరలో పిహెచ్‌సి భవనం ప్రారంభం

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లిలో పిహెచ్‌సి నూతన భవన నిర్మాణం పూర్తి చేసుకుని ఆసుపత్రి త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం కానుందనిఎంపీపీ చలగళ్ళ దొరబాబు అన్నారు. బుధవారం స్థానిక పిహెచ్‌సిలో వైద్యాధికారిణి సౌమ్య ఆధ్వర్యంలో అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. అభివద్ధి కమిటీ చైర్మన్ చల్లగళ్ళ దొరబాబు నిర్మాణంలో ఉన్న భవనాన్ని పరిశీలించారు.వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రూత్తల లలిత, అగ్రికల్చర్ ఏవో సద్గురు మూర్తి, డాక్టర్ సౌమ్య మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

మేలో అమృత్ ఉత్సవాలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కేంద్ర మంత్రి పట్టాభివృద్ధి శాఖ, స్మార్ట్‌సిటీ మిషన్ ఆధ్వర్యంలో మే నెలలో అమృత్ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ చెప్పారు. ఈ అంశంపై స్మార్ట్‌సిటీ మిషన్ డైరెక్టర్ పూనల్‌కుమార్ బుధవారం దేశంలోని వివిధ స్మార్ట్‌సిటీ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వ హించారు. అనంతరం కమిషనర్ రమేష్ వీటి వివరాలను వెల్లడించారు. స్మార్ట్‌సిటీకి ఎంపికైన 100 నగరాల్లోను కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో పెద్ద ఎత్తున అమృత్ ఉత్సవాలు నిర్వహించాని నిర్ణయించారన్నారు. ఇందులో భాగంగా సైక్లింగ్ పోటీలు, స్మార్ట్‌సిటీల్లోని ముఖ్యప్రాంతాలు సందర్శన, ర్యాలీ నిర్వహణ వంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు సన్నాహక సమావేశంలో పలు ప్రతిపాదనలపై చర్చించామన్నారు. త్వరలోనే ఉత్సవాల నిర్వహణ తేదీలు, చేపట్టే కార్యక్రమాల వివరాలను ప్రకటిస్తామన్నారు. స్మార్ట్‌సిటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.వెంకట్రావు, అధికారులు పాల్గొన్నారు.

సౌమ్యకు రెండు బంగారు పతకాలు

ప్రజాశక్తి - పెద్దాపురం



బహుమతి అందుకుంటున్న సౌమ్య

స్థానిక పద్మనాభ కాలనీకి చెందిన గొల్ల సౌమ్య ఇంజనీరింగ్ విభాగంలో రెండు బంగారు పతకాలు సాధించింది. పెద్దా పురం మున్సిపాలిటీ పారిశుధ్య విభా గంలో కార్మికుడిగా పని చేస్తున్న గొల్ల సుబ్రహ్మణ్యం కుమార్తె అయిన సౌమ్య ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజ నీరింగ్ చదివి హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తోంది. 2020-21బ్యాచ్ కి చెందిన సౌమ్య ఇంజినీరింగ్ విభాగంలోని అన్ని గ్రూపులకు సంబంధించి టాపర్‌గా నిలిచి బంగారు పతకం సాధించింది. అలాగే అకడమిక్ ఇయర్ టాపర్‌గా మరో బంగారు పథకం సాధించింది. అంతే కాకుండా ప్రగతి ట్రస్ట్ నుండి ఉత్తమ విద్యార్థిగా నగదు బహుమతిని కూడా అందుకుంది. బుధవారం ప్రగతి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, ప్రగతి కళాశాల చైర్మన్ కృష్ణారావు నుంచి సౌమ్య పతకాలను అందుకుంది.

సంప్రదాయబద్ధంగా సంక్రాంతి

ప్రజాశక్తి - అంబాజీపేట



ఎ.చైతన్య కుమార్, ఎస్ఐ, అంబాజీపేట

సంక్రాంతి పండుగను ఏవిధమైన అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా సాంప్రదాయబద్ధంగా సంతోషంగా జరుపుకోవాలని అంబాజీ పేట ఎస్ఐ ఎ.చైతన్య కుమార్ అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఎస్పి ఆదేశాల మేరకు సిఐ ప్రశాంత్ కుమార్ పర్యవేక్షణ ఉంటుందన్నారు. కోడిపందేలు, గుండాటలు, అశ్లీల నృత్యాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు ఏవిధమైన అనుమతులు లేవన్నారు. చట్టాన్ని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. వాలంటీర్లు, సచివాలయ మహిళా పోలీసులు ద్వారా విస్తత ప్రచారం నిర్వహించి ఏవిధమైన అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చట్టపరమైన చర్యలు తీదుకుంటామన్నారు. సాంప్రదాయబద్ధంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

జీవనోపాధి మెరుగుదలకు కృషి

ప్రజాశక్తి -రాజోలు

ప్రతి డ్వాక్రా మహిళకు జీవనోపాధి మెరుగుదల కోసం కృషి చేయాలని అలాగే కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలని రాజోలు మహిళ సమాఖ్య ఎపిఎం ఎస్తేర్ లీలా అన్నారు. మండలంలోని మహిళా సమాఖ్య భవనంలో గ్రామ సమాఖ్యల ప్రతినిధులకు వారి విధులు, బాధ్యతలుపై ఆన్లైన్లో శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజోలు మహిళ సమాఖ్య ఎపిఎం ఎస్తేర్ లీలా మాట్లాడుతూ డ్వాక్రాకు చెందిన గ్రామ సంఘాల ప్రతినిధులైన ప్రెసిడెంట్, సెక్రటరీల యొక్క విధులు, వారు అనుసరించవలసిన బాధ్యతలు, సంఘాల ఆవశ్యకత, వాటికి సేవలు వంటి వాటిపై శిక్షణ ఇచ్చారన్నారు. దీనికి సంబంధించి. ఈ కార్యక్రమంలో సిసిలు, మహిళ సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

రహదారి ఆధునికీకరణ కోసం ధర్నా

ప్రజాశక్తి -రామచంద్రపురం

ద్రాక్షారామ-రామచంద్రపురం మెయిన్ రోడ్ ను ఆధునికీకరించాలని స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ప్రతిపక్ష పార్టీలు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. టిడిపి ఇంఛార్జి రెడ్డి సుబ్రమణ్యం, జనసేన పార్టీ ఇంఛార్జి పోలిశెట్టి చంద్ర శేఖర్. సిపిఐ ఎంఎల్ నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు. వెంటపల్లి భీమశంకరం కార్య కర్తలతో కలసి ధర్నా నిర్వహించారు. గత ఐదేళ్లుగా పూర్తిగా పాడై ఉన్న ద్రాక్షారామ-రామచంద్రపురం రోడ్డు వెంటనే వేయాలని నినాదాలు చేశారు.ముందుగా పాదయాత్ర తలపెట్టిన నాయకులకు పోలీసు లు అనుమతి ఇవ్వక పోవడం తో తరువాత ఆర్ డిఒ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు.

శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్

ప్రజాశక్తి -మండపేట

శాంతి భద్రతల పరిరక్షణ కోసమే మండలంలోని వెలగతోడులో కార్డన్ సెర్చ్ బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు నిర్వహించినట్లు మండపేట రూరల్ సిఐ శివ గణేష్ అన్నారు. పోలీసు బలగాలతో గ్రామంలో మోహరించారు. ఇంటింటా సోదాలు నిర్వహించి ద్విచక్రవాహన పత్రాలు, ఆధార్‌కార్డులను పరిశీలించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 20 మోటార్ సైకిళ్లను అదుపులోనికి తీసుకున్నారు. సంబంధిత పత్రాలు చూపితే యజమానులకు వాటిని అప్పగిస్తామని చూపించకపోతే సీజ్ చేస్తామన్నారు. ఈ సెర్చ్ లో రూరల్, పట్టణ, రాయవరం ఎస్ఐలు శివ కష్ణ, అప్పారావు, సురేష్, ఎపిఎస్‌పి బెటాలియన్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

సమైక్యతకు క్రీడలు దోహదం

ప్రజాశక్తి - పెద్దాపురం

జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలు అనేక రాష్ట్రాలు, ప్రాంతాల నుండి పోటీలో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థుల మధ్య ఒకరి భావాలు ఒకరు తెలుసుకోవడం ద్వారా జాతి సమైక్యత పెంపొందడానికి దోహద పడతాయని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. స్థానిక రామారావు పేటలోని శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో ఐదు రోజులపాటు జరిగే జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో భాగంగా మూడవరోజు బుధవారం కలెక్టర్ కత్తికా శుక్లా పాల్గొని క్రీడా పోటీలను తిలకించి, అన్ని రాష్ట్రాల నుండి ఈ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులను ఆమె అభినందించారు. క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించేందుకు పాఠశాల స్థాయిలోనే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. ఈ సందర్భంగా సైరస్ సంస్థకు చెందిన లోహిత, దీక్షిత లు క్రీడాకారుల ప్రోత్సహిస్తూ కిట్లను కలెక్టర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్ విజయ్ ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపాల్ ఎంవివిఎస్ మూర్తి, చీఫ్ రిఫరీ సూర్యారావు, అసిస్టెంట్ రిఫరీ వేణుగోపాల్, పాఠశాల అకడమిక్ కల్చరల్ కో-ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒ కార్యాలయంలో కలెక్టర్ పరిశీలన

పెద్దాపురం ఆర్‌డిఒ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరం, స్పందన, వీడియో కాన్ఫరెన్స్ హాలు, భూ సేకరణ, రీ సర్వే రికార్డులు, పరిపాలన, సివిల్ సప్లయి తదితర విభాగాలను ఆమె పరిశీలించారు. ఆమె పాలనాపరమైన వివరాలను ఆర్‌డిఒ సీతారామారావును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏవో వై.సరస్వతి, సిబ్బంది పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న అమలాపురం ఎంపీ చింత అనురాధ

హోరాహోరీగా వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

పి మల్లవరంలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుడిపూడి శివ నారాయణ ఆధ్వర్యంలో జరుగుతున్న 11వ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు రెండో రోజు హెూరా హెూరీగా జరిగాయి. లీగ్ దశలో జరుగుతున్న పోటీల్లో భాగంగా కాకినాడ జిల్లా పి. మల్లవరం జట్టు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా యానం జట్టు, విశాఖపట్నం జట్లు ఉత్తమ ప్రతిభను కనబరిచాయి. రెండో రోజు పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అమలాపురం ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. సంక్రాంతి సందర్భంగా క్రీడలను నిర్వహిస్తున్న కుడుపూడి శివన్నారాయణను ఆమె అభినందించారు. కార్యక్రమంలో నేషనల్ రిఫరీ బి. ప్రసాద్, స్టేట్ రిఫరీలు, వైకాపా నాయకులు మట్టపర్తి లోవరాజు, పంపన రామకష్ణ, ఎడ్ల కుటుంబరావు, బర్రె లక్ష్మీ నరసింహ రాజు, ముద్దన ప్రసాద్, పేర్ని ఆదినారాయణమూర్తి, పోతుల రత్నకుమారి, శివ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి బైక్ నడిపిన వ్యక్తికి జైలు

ప్రజాశక్తి -రామచంద్రపురం

పట్టణంలో రాజబాబునగర్ కి చెందిన గంపల విజయ శేఖర్ అలియాస్ పండు అధిక మోతాదులో మద్యం తాగి నిర్లక్ష్యంగా బైక్ నడుపుతున్నందున రామచంద్రపురం ఎస్ఐ డి.సురేష్ బాబు మంగళవారం అదుపులోనికి తీసుకున్నాడు. బుధవారం విజయ శేఖర్ అలియాస్ పండును రామచంద్రపురం కోర్ట్‌లో హాజరు పరిచారు. అతనికి ఎజెఎఫ్‌సిఎం కోర్ట్ మేజిస్ట్రేట్ ఆశీర్వాదం పాల్ 15 రోజులు జైలు శిక్ష, రూ. 500 జరిమానావిధిస్తూ తీర్పునిచ్చారు.

పలువురిపై కేసుల నమోదు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం నుంచి చిలకపాడు రోడ్డులో కోకో తోటలో పేకాడుతున్న చిలకపాడుకు చెందిన నలుగురు వ్యక్తులను, సూర్యారావుపాలెంకు చెందిన ఒకరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.3050 నగదు, ఐదు బైకులు, మూడు సెల్ ఫోన్లు బుధవారం స్వాధీన పరుచుకున్నట్లు ఎస్ఐ కె రామారావు తెలిపారు. దీంతోపాటు చివటం లో కోడిపందేలు ఆడుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వారి నుంచి రూ. 1150నగదు, కోడి, ఒక కత్తిని స్వాధీన పరుచుకున్నారు. ఎస్ఐ మాట్లాడుతూ 25 మంది వ్యక్తులను ఉండ్రాజవరం తహశీల్దార్ జి. కనకరాజు ఎదుట పాత కేసులు కల్గిన వారిని బైండోవర్ చేయించారన్నారు. ఇప్పటి వరకు వందమంది పై బైండోవర్ కేసు నమోదు చేయించినట్లు తెలిపారు. **ఐ.పోలవరం** పేకాట శిబిరంపై పోలీసులు మంగళవారం రాత్రి దాడులుచేసి 9 మందిని అరెస్ట్ చేశారు. ఎస్ఐ రాజేష్ బుధవారం తెలిపిన వివరాలివి.. మురమళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో పేకాట శిబి రంపై ఐ.పోలవరం ఎస్ఐ, సిబ్బంది, క్రైం పార్టీ సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 9మంది వ్యక్తులను అదుపులోకి వారి నుంచి రూ.77.820వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.వీరిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ఏటి గట్టుపై స్కూల్ బస్సు బోల్తా

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

మండలంలో శ్రీరాంపురం వద్ద బుధవారం ఏటిగట్టు పై మండపేటకు చెందిన ఓ ప్రైవేట్ విద్యాసంస్థకు చెందిన స్కూలు బస్సు కాలవ వైపుకు బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. కోరిమిలి నుంచి ఏటిగట్టుపై వస్తున్న స్కూలు బస్సు శ్రీరాంపురం వద్ద అదుపుతప్పి కాలువ వైపుకి బోల్తా పడింది. బస్సులో ఉన్న ముగ్గురు విద్యార్థులు, డ్రైవర్ ఈ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. కాలువలోకి దూసుకు వెళ్లకుండా కొబ్బరి చెట్టు అడ్డు పడడంతో ఈ పెను ప్రమాదం తప్పింది .





జ్యోతి ప్రజ్వలన చేస్తున్న హేమంచంద్రారెడ్డి, జెఎన్‌టియు వీసీ ప్రసాదరాజు, విద్యార్థులకు నగదు పురస్కారం అందజేస్తున్న చైర్మన్ పరుచూరి

ఘనంగా ప్రగతి వార్షికోత్సవం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెంలో ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా కళాశాల సాంస్కతిక విభాగం ఆధ్వర్యంలో ప్రిజం 2కె 23 సాంస్కతిక ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏపీఎస్‌సిహెచ్‌ఈ చైర్మన్, హేమ చంద్రారెడ్డి, అతిథులుగా జెన్‌టియుకె ఉపకులపతి జివిఆర్ ప్రసాద రాజులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇండస్ట్రీ 4.0 క్లబ్స్, కో-కరిక్యులర్ క్లబ్స్, ఎక్స్ ట్రా కరిక్యులర్ క్లబ్స్, ఎంజీఎన్ సిఆర్‌ఈ క్లబ్స్ విద్యార్థులతో ముఖ్య అతిథి హేమచంద్రారెడ్డి ముఖాముఖి నిర్వహించి, విద్యార్థినీ, విద్యార్థుల పురోగతికి కాలేజీ ఎకడమిక్ కమిటీ సభ్యులు సమిష్టిగా కషి చేయాలని సూచించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కష్ణారావు మాట్లాడుతూ, సీఎం జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో విద్యార్థులకు అందిస్తున్న జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన వంటి ప్రభుత్వ పథకాల వల్ల ఎంతో మంది విద్యార్థులు తమ ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు సాధిస్తున్నారని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా కె సత్యనారాయణ మాట్లాడుతూ, తన వార్షిక నివేదికలో విద్యా, వైజ్ఞానిక, శాస్త్ర, సాంకేతిక, పరిశోధనా, క్రీడా మరియు సామాజిక సేవ వంటి వివిధ రంగాలలో 2021-22లో కళాశాల సాధించిన విజయాలను వివరించారు. అనంతరం కళాశాల చైర్మన్ పరుచూరి కృష్ణా రావు మాతమూర్తి పరుచూరి కమలాంబ జ్ఞాపకార్థం 2016 నుంచి 20 అన్ని విభాగాలలోని ప్రథమ, ద్వితీయ అకడమిక్ టాపర్స్‌గా నిలిచిన బాలికలకు నగదు పురస్కారం అందజేశారు. వార్షికోత్సవంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయ. కార్యక్రమంలో డైరెక్టర్ మేనేజ్ మెంట్ ఎంవి హరనాథబాబు, డైరక్టర్ ఎస్.శంభుప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఎం. సతీష్, వైస్ ప్రిన్సిపాల్ జి.నరేష్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామి నేషన్స్ వై జయబాబు, ప్రిజమ్ ప్రధాన కోఆర్డినేటర్లు కె.చక్రపాణి, కె.లక్ష్మి వివేక, వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏడుగురు కానిస్టేబుల్స్‌కు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - యానాం

యానాం పోలీసు శాఖలో పనిచేస్తున్న ఏడుగురు కానిస్టేబుల్స్‌కు ఉద్యోగోన్నతి లభించింది. 15 ఏళ్లుగా కానిస్టేబుల్స్‌గా పనిచేస్తున్న కడలి మధు, కడలి శ్రీనివాస్, కడలి మాధవ్, కోన సర్వేశ్వరరావు, నక్కా శ్రీనివాస్, దవులూరి హరనాథ్, కె.జగన్నాథంలకు స్పెషల్ గ్రేడ్ హెడ్ కానిస్టేబుల్స్‌గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ పుదుచ్చేరి పోలీసు శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగోన్నతులు పొందిన వారికి పలువురు అభినందనలు తెలిపారు.

గడ్డిమందు తాగిన యువకుడు మృతి

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ఇటీవల గడ్డి ముందు తాగి కాకినాడ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కొత్తపల్లి గ్రామానికి చెందిన గోనుల శాంతికుమార్ బుధవారం మృతి చెంది నట్లు స్థానికులు తెలిపారు. కొంతకాలంగా మెరుగైన వైద్యం అంది స్తున్న ప్పటికీ రోజురోజుకి ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో బుధవారం మృతిచెందినట్టు తెలిపారు.

వీధి కుక్కల దాడిలో కోళ్లు మృత్యువాత

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం కాండ్రకోట లోని గీతానగరంలో బుధవారం కుక్కలు దాడి చేసి సుమారు 20 కోళ్లను చంపేశాయి. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన గవరసాన రాజశేఖర్ మాట్లాడుతూ కుక్కలు పశువులపై కూడా దాడి చేస్తూ గాయపరుస్తున్నాయన్నారు. మోటార్ బైకులపై వెళ్లే వారిని తరుము తున్నాయని, చీకటి పడితే వీధుల్లో నడవడానికి ప్రజలు భయపడుతు న్నారన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఈ కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మహారాజ శ్రీ శ్రీకాకుళం 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ మరియు ప్రోహిబేషన్ & ఎక్సైజ్ న్యాయస్థానం శ్రీకాకుళం

I.A99/21 IN O.S 228/2021

Between :
పాలవలస క్రిష్ణ ..వాది
And :
పాలవలస లక్ష్మి and 4 others. ..ప్రతివాదులు
To,
D5. **పాలవలస తవిటమ్మ** W/o Srinu (**శ్రీను**)
ప్రస్తుత నివాసం: R/o D.No: 2-114, Main Road, కోమటిగుంట గోపాలపురం, West Godavari District, A.P 534316.

ఇందుమూలంగా తెలియ జేమానది ఏమగా పై నెంబరు దావా **తేది.20.01.2023** న ప్రతివాది No.5 నోటిసు నిమిత్తం వాయిదా పడిఉన్నది కావున **తేది. 20-01-2023** మీరు గానీ మీ వకీల్ ద్వారా కోర్టులో హాజరై మీకున్న ఆక్షేపనలు తెలిజేయువలెను. లేనియడల మీ పరోక్షంగా కోర్టు వారు నిర్ణయం తీసుకొందురు.

ఇట్లు
భైరి దామోధరరావు,
అల్లు రమేష్
ఫోన్: 9908371934
Advocates, Srikakulam

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్ ట్రిబ్యునల్ అమరావతి క్యాంప్, రాజమహేంద్రవరం

O.A. No. 705/2017

Between:
శ్రీ ముత్త రామన్న చౌల్టరి, కాకినాడ రిప్రజెంటెడ్ బై ఇట్స్ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ డాక్టర్ ముత్త వెంకటేశ్ **-పిటీషనరు**
AND
జల్దాని నాగ అమ్మిరాజు మరియు వగయిరాలు **-రెస్పాండెంట్**

1వ రెస్పాండెంట్:
జల్దాని నాగ అమ్మిరాజు, తండ్రి: సూర్యరావు, వయస్సు 48 సం॥లు, గొర్రిపూడి గ్రామము, కాజులూరు మండలం.

పై నెంబరు O.A. No. 705/2017 లో పై 1వ రెస్పాండెంట్‌కు నోటీసులు ఎన్నిసార్లు పంపినను గ్రామంలో ఉండి తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మీయొక్క హాజరు నిమిత్తము పై ట్రిబ్యునల్ నందు **ది. 19-1-2023 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు** రాజమహేంద్రవరం క్యాంపు కోర్టులో హాజరు వేసియున్నందున మీరు స్వయముగా హాజరు కావలెను. అట్లు కాని యెడల మీపై పరోక్షమున కేసు విచారణ జరుపబడునని యిందుమూలముగా తెలియపరచడమైనది.

జి.వి.కృష్ణప్రకాష్
పిటిషనరు తరపున అడ్వకేట్
కాకినాడ, సెల్: 9848152554

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమండ్రి

O.S. No. 438/2022

Between:
చిలుకూరి ప్రసాద్ -వాది
మరియు
1) గంటా మౌనిక
2) దొండపాటి నాగమణి **-ప్రతివాదులు**
To:
2వ ప్రతివాది: దొండపాటి నాగమణి, W/o. శ్రీనివాస్, డోర్ నెం. 14-125, ధవిళేశ్వరం (V), రాజమండ్రి రూరల్.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు మీకు పంపించిన దావా సమన్లు/నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి ఈ ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు/నోటీసు అమలు చేయడమైనది. కావున **ది. 20-01-2023 తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు గాని లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పైన తెలిపిన కోర్టులో హాజరు కావలెను. లేని ఎడల దావాలోని అంశములు మీ పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
చల్లా దుర్గాప్రసాదరావు (నోటరి)
చల్లా చంద్రశేఖర్
చల్లా ఎన్.వి.భారతి
సూరెడ్డి రమేష్, అడ్వకేట్లు
రాజమండ్రి ఇన్నీసుపేట, రాజమండ్రి
ది.06-1-2023 సెల్:9966674555

మహారాజశ్రీ IV వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమండ్రి

O.S. No. 695/2019

Between:
బాలనాగు వరప్రసాద్ -వాది
మరియు
1. సుతాపల్లి వెంకట సుబ్బారావు, S/o. కృష్ణమూర్తి, హిందు, వయస్సు 38 సం॥లు, వ్యాపారం వల్ల జీవనం, డో.నెం. 82-11-8, విద్యుత్ కాలనీ, రాజమండ్రి.
2. సుతాపల్లి వెంకట నాగభూషణం, S/o. కృష్ణమూర్తి, హిందు, వయస్సు 45 సం॥లు, వ్యాపారం, డో.నెం. 82-11-18, విద్యుత్ కాలనీ, రాజమండ్రి. **-ప్రతివాదులు**

ప్రకటన

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన 1. సుతాపల్లి వెంకట సుబ్బారావు, 2. సుతాపల్లి వెంకట నాగభూషణం గార్లు పై దావా గ్రంథములో హాజరు నిమిత్తం ది. 18-1-2023 తేదీ వాయిదా వేసినారని, పై దావా గ్రంథములో ఏమైనా ఆక్షేపణలున్న యెడల పై తేదీ **ది. 18-1-2023న స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ఉదయం 10.30 ని॥** లగాయితు పై కోర్టులో హాజరై తెలియజేసుకోవలెనని, లేని యెడల పై దావా గ్రంథం శ్రీ కోర్టు వారు వారి పరోక్షమందు తీర్మానించెదరని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
సిహెచ్.వెంకటేశ్వరరావు
సిహెచ్.దత్తకృష్ణ నిఖిత్
రాజమండ్రి వాది తరుపు అడ్వకేట్స్
08-1-2023 రాజమండ్రి

మహారాజశ్రీ IV వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమండ్రి

I.A. No. 363/2019
O.S. No. 695/2019

Between:
బాలనాగు వరప్రసాద్ **-పిటీషనరు/వాది**
మరియు
1. సుతాపల్లి వెంకట సుబ్బారావు, S/o. కృష్ణమూర్తి, హిందు, వయస్సు 38 సం॥లు, వ్యాపారం వల్ల జీవనం, డో.నెం. 82-11-8, విద్యుత్ కాలనీ, రాజమండ్రి.
2. సుతాపల్లి వెంకట నాగభూషణం, S/o. కృష్ణమూర్తి, హిందు, వయస్సు 45 సం॥లు, వ్యాపారం, డో.నెం. 82-11-18, విద్యుత్ కాలనీ, రాజమండ్రి.
-రెస్పాండెంట్లు/ప్రతివాదులు

ప్రకటన

పై నెంబరు దావా గ్రంథములో రెస్పాండెంట్లు యొక్క సొమ్ము జప్తు కోరుతూ దాఖలు చేసిన I.A. No. 363/2019 పిటీషనులో పై రెస్పాండెంట్లు/ ప్రతివాదుల హాజరు నిమిత్తం ది. 18-1-2023 తేదీకు వాయిదా అయి వున్నది. కావున పై I.A. No. 363/2019 పిటిషనులో ఏమైనా ఆక్షేపణలున్న యెడల **ది. 18-1-2023వ తేదీ ఉదయం 10.30 ని॥** లగాయితు పై కోర్టులో స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనియెడల పై పిటీషనును మీ పరోక్షమందు శ్రీ కోర్టు వారు తీర్మానించెదరని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
సిహెచ్.వెంకటేశ్వరరావు
సిహెచ్.దత్తకృష్ణ నిఖిత్
రాజమండ్రి వాది తరుపు అడ్వకేట్స్
08-1-2023 రాజమండ్రి

23న జాతీయస్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీలు

ప్రజాశక్తి-కాకినాడ

జనవరి 23న జాతీయస్థాయి చేతిరాత దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో చైతన్యాన్ని పెంపొందించేందుకు హ్యాండ్ రైటింగ్ పోటీలు నిర్వహిస్తున్నామని హ్యాండ్ రైటింగ్ అసోసియేషన్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కార్యదర్శి షేక్ మహబూబ్ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 5 సంవత్సరాల తరువాత అమ్మఒడి హ్యాండ్ రైటింగ్ అండ్ క్యాలిగ్రఫీ ఇనిస్టిట్యూట్, ఆఫ్ ఇండియా గ్రాఫాలజీ అసోసియేషన్, హ్యాండ్ రైటింగ్ ట్రైనర్స్ అసోసియేషన్ దేశవ్యాప్తంగా జాతీయస్థాయి హ్యాండ్‌రైటింగ్ పోటీలను ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ పోటీలు ఒకటో తరగతి నుండి ఇంటర్ విద్యార్థుల వరకు అవకాశం ఉందని తెలిపారు. అందంగా రాయగలిగే ఆసక్తిగల డిగ్రీ, ఇంజనీరింగ్, టీచర్ ట్రైనింగ్ చేసే వారికి కూడా అవకాశం ఉందని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనగోరువారు ఆన్‌లైన్ ద్వారా ఇంటివద్దనే పరీక్ష రాసి వాట్సాప్ ద్వారా పంపించవలసి ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు 8639414376, 9182200765 నెంబర్లలో రిజిస్ట్రేషన్ కోసం సంప్రదించాలని హుస్సేన్ తెలిపారు. పోటీలలో విజేతలకు కేంద్ర మానవ వనరుల శాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేతులమీదుగా మెడల్స్, బహుమతులు అందిస్తామన్నారు.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT,AT HYDERABAD
O.S.NO. 727 OF 2022

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Senior Manager (Law)
..Plaintiff
And
Sri PalepuSriram Murthy, S/o Sri P.A.V. SubbaRao, aged about 52 years, Occ; Deputy Manager, Galaxomithkline, Consumer health care Ltd., Finance Dept, Emp. No.36778, 18-220, Industrial Residency, KankatalaVari Street, T. Nagar, Estate, Dowlaiswaram, Rajahmundry. R/o. H.No.6-13-4, G-3, VijayaAnand Krishna Residency, Near Siva Temple, KankatalaVari Street, T. Nagar, Estate, Dowlaiswaram, Rajahmundry-533124, AP.
...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of **Rs.1,84,110-10Ps (Rupees One lakh eighty four thousand one hundred and ten and paise ten only)** together with subsequent interest **@2.95%** per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to **19-01-2023** for your appearance in person or through duly appointed Advocate at **10-30A.M** and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,West Prasanthnagar Colony,Moosarambagh, Hyderabad-500 036

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 2395 of 2021

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager&Authorized Officer,
...Plaintiff
And
Sri.Ch.Janardhan
...Defendant

To
Sri.Ch.Janardhan, S/o. Bhadraiah, Aged 40 Years, Occ:Employee, R/o.D.No.74-3-5, Sri Saisadan, 2nd Floor, Prakash Nagar, Rajhamundry, A.P-533103.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of **Rs.1,10,256-73ps** towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on **31-01-2023.**

In case of your failure to attend before the Court on **31-01-2023 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)

T.Bhagya Raju & AssociateAdvocates, Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No 1043 of 2021

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager&Authorized Officer,
...Plaintiff
And
Smt.Y.A.Veni,
...Defendant

To
Smt.Y.A.Veni, W/o. Y.N.V.Satyanandam, Aged about 54 years, Occ: Business, R/o.D.No.13-4-12, Sri Bala Tripura Sundari Residency, F-3, Ramayya Stree, Suryarao Peta, Kakinada, A.P-533001.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of **Rs.1,89,501-81ps** towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on **30-01-2023.**

In case of your failure to attend before the Court on **30-01-2023 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates, Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No 2164 of 2021

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager&Authorized Officer,
...Plaintiff
And
Sri.A.Ravi Kumar,
...Defendant

To
Sri.A.Ravi Kumar, S/o.Sri.Satyanarayan, Aged about 56 Years, Occ: Employee, R/o.Door No.23-10-01, Municipal Colony, Rajahmundry, A.P-533105.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of **Rs.98,695-25ps** towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on **03-02-2023.**

In case of your failure to attend before the Court on **03-02-2023 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)

T.Bhagya Raju & Associate Advocates, Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No 1042 of 2021

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager&Authorized Officer,
...Plaintiff
And
Sri.Krishna Deepak.Y,
...Defendant

To
Sri.Krishna Deepak.Y, S/o. T.N.Satyanandam, Aged about 34 years, Occ: Not Known to Plaintiff, C/o.Y.Naga Satyanandam, D.No.13-4-12, Suryarao Peta, Ramayya Stree, Kakinada Urban, A.P-533001.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of **Rs.1,89,648-89ps** towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on **07-03-2023.**

In case of your failure to attend before the Court on **07-03-2023 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)

T.Bhagya Raju & Associate Advocates,Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYDERABAD-50.